# ఉషస్సు



కూర చిదంబరం

**కూర చిదంబరం:** 5 సెప్టెంబర్ 1945లో కవుల నెలవు అయిన వేములవాడ (కరీంనగర్ జిల్లా)లో జన్మించారు. బి.కాం., లా మరియు ఛార్టెర్డ్ ఎకౌంటెన్సీ చేసి, నాలుగు దశాబ్దాలకు పైగా ఉద్యోగానుభవం గడించారు. చాలా కాలం నుంచి రచనలు చేస్తున్నారు. ఆర్థికరంగానికి సంబంధించిన పలు వ్యాసాలు వివిధ పత్రికలలో ప్రచురితమయ్యాయి. ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లి. (APIDC), ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ & ఇండస్ట్రీ (FAPCCI) వారి కోరిక మేరకు పరిశ్రమలకు సంబంధించిన స్థాయీ పత్రాలు (status papers) సమర్పించారు. పలు సెమినార్లలో, చర్చావేదికల్లో పాల్గొన్నారు. కేంద్ర బడ్జెట్‌పై చర్చా సమావేశాలు 14 ఏళ్ళ నుండి నిర్వహిస్తున్నారు. వేములవాడలో తరచుగా జరిగే కవి సమ్మేళనాలకీ, సాహిత్య గోష్ఠులకీ చిన్నతనం నుంచి హాజరయి వినటం వల్ల సాహిత్యాభిమాని అయ్యారు. తొలి కథ నాటి మాధ్యమిక పాఠశాల వారు నిర్వహించే "భాను" అనే లిఖిత మాసపత్రికలో 1959లోనే అంటే పధ్నాలుగేళ్ళ వయసులోనే వెలుగు చూడటం విశేషం. ముద్రిత, అముద్రిత కథలు సుమారు 50, సమకాలీన సమస్యలపై తనదైన స్పందన, తన ఆలోచనాలోచనంలోంచి చూస్తూ రాసిన వందకు పైగా వ్యాసాల్లో కొన్ని పుస్తక రూపంలో వస్తున్నాయి. అలాగే కొన్ని కథలు, నాటికలు కలిపి ఈ పుస్తకంగా రూపొందాయి. వివిధ పత్రికల్లో వందకు పైగా సమీక్షలు ప్రచురితమయ్యాయి. ఒక సామాజిక సంస్థ నడిపే త్రైమాసిక పత్రికకు, సంపాదకవర్గ సభ్యుడిగా, సంపాదకుడిగా దశాబ్దం పైగా పనిచేస్తున్న అనుభవం ఉంది. సమాజానికి ప్రయోజనం చేకూర్చేదే సాహిత్యం అని గట్టిగా నమ్ముతారు.

## రచయిత ఇతర రచనలు

1. జీవనచిత్రాలు (వచన కవిత్వం)
2. ఆలోచనా సులోచనాలు (వ్యాసాలు)

# ఉషస్సు

(కథలు, నాటికలు)

కూర చిదంబరం

పాలపిట్ట–బుక్స్
హైదరాబాద్

# USHASSU

*(Stories and Plays)*

**by Koora Chidambaram**

kschidambaram@gmail.com

Phone: 040-27507839,Mobile: 88855 52423

© Writer

| | | |
|---|---|---|
| First Edition | : | February, 2013 |
| For Copies | : | Soumithri Prachuranalu<br>6-1-118/19,<br>Padmarao Nagar<br>Secunderabad-500 025 |
| | | Palapitta Books<br># 16-11-20/6/1/1<br>403, Vijayasai Residency<br>Saleem Nagar, Malakpet<br>Hyderabad - 500 036<br>Ph.040-27678430<br>Cell: 9848787284<br>palapittabooks@gmail.com |
| Printed at | : | Venu Graphics<br>Nallakunta<br>Hyderabad - 44<br>Ph: 040-2760 5769 |
| Price | : | **Rs. 70/-** |

# సామాజిక వాస్తవికతకు కథనరూపం

కథారచనకు ఒక సంఘటన మూలం. జీవితంలో అనేకానేక సంఘటనలు జరుగుతుంటాయి. వాటిలో చెప్పుకోతగ్గ విశేషం ఉన్నప్పుడు, అసాధారణంగా ఉన్నప్పుడు కథారూపం ఇస్తారు. సాధారణంగా కనిపించే సంఘటనల్లో మనకు తెలియకుండానే అసాధారణాంశాలుంటాయి. వాటిని కథకులు మాత్రమే చూడగలరు. అక్షర రూపంలో పెట్టగలరు. కూర చిదంబరంగారు సరిగ్గా అదే పనిచేశారు. మనం చూస్తూ కూడా ఉపేక్షించే విషయాల్ని కథలో చదివినప్పుడు విస్తుపోతాం. విస్మయానికి లోనవుతాం. ఇలాంటి అంశాలే చిదంబరం గారి కథల్లో కనిపిస్తాయి. కథాకథనంలో చూపిన నేర్పు, కథలకు పెట్టిన శీర్షికలు కథల్ని చదవాలన్న ఉత్సుకతను కలిగిస్తాయి.

మానవ సంబంధాల్లోని ఆర్తిని, ఆర్ద్రతను పట్టుకోడంలో రచయిత సఫలమయ్యారు. కొన్ని సంఘటనలే మనిషిలోపలి అసలు రూపాన్ని, అంతస్సారాన్ని అర్థం చేయిస్తాయి. ఇందుకు ఉదాహరణగా నిలిచే కథ 'బ్రతుకు తిరగని మలుపు'. ఈ కథలో ఒక రోడ్డు ప్రమాదం జరిగినప్పటి సంఘటన ద్వారా లచ్చిమి గుండె లోపల వుండే ప్రేమ, తపనలు ఎంత బలీయమైనవో వీరయ్యకు అర్థమవుతాయి. ఒక మనిషి పట్ల మమతానురాగాలు ఎప్పటికప్పుడు వ్యక్తం కావు. ముఖ్యంగా పేదల్లో, మధ్యతరగతి కుటుంబాల్లో మనుషుల మధ్యన ఉండే మమత కొన్ని అనుకోని సందర్భాల్లోనే వ్యక్తమవుతుంది. ఈ సంగతిని 'బ్రతుకు తిరగని మలుపు' ద్వారా శక్తివంతంగా చెప్పారు రచయిత.

అలాగే పర్యావరణానికి సంబంధించిన స్పృహని కల్పించే కథని కొన్ని దశాబ్దాల కిందటే చిదంబరం గారు రాయడం విశేషం. 'మనిషీ – మాను' కథ చదివితే వృక్షాల పట్ల మనుషులు వ్యవహరిస్తున్న తీరు బోధపడుతుంది. అవసరం తీరాక చెట్లను కొట్టివేయడం ఘోరం. కానీ నేటికీ ఆ పని చేస్తూనే వున్నారు. చెట్లను కొట్టి వేయడం వల్ల వచ్చే విపరిణామాల్ని మానవాళి అనుభవిస్తోంది. సాటి మనుషుల పట్లనే కాదు వృక్షాల పట్ల కూడా బాధ్యతగా వ్యవహరించాలన్న భావం కథలో ఇమిడివుంది. ఈవిధంగా పదుగురికి ఉపకరించే విషయాన్ని సహజమైన సంఘటనల కూర్పుతో అందమైన కథగా మలిచారు.

జీవితంలో జరిగే అసాధారణ సంఘటనలు ఎలాంటి మలుపులకు దారి తీస్తాయో కొన్ని కథల్లో చెప్పారు. 'తీరిన సమస్య', 'ఎదురు తిరిగిన విధి', 'అపశృతి', 'స్వర్ణ శృంఖలలు' కథలు ఈ కోణంలో వచ్చాయి. నాటకీయత కొన్ని కథలకు మూలసూత్రంగా నిలిచింది. 'కలా నిజామా' అనిపించేలా కొన్ని సంఘటనలు చోటు చేసుకుంటాయి. వీటికి కథన రూపం ఇవ్వడానికి రచయిత ప్రయత్నించారు. ఈ క్రమంలో నాటకీయతకు ప్రాధాన్యం ఇచ్చారు. తద్వారా కథనంలో వేగం, ఒరవడి చోటు చేసుకున్నాయి. ముఖ్యంగా స్త్రీ పురుష సంబంధాల్లోని బహుళ పార్శ్వాల్ని కథల్లో చెప్పారు. ఆయా సంఘటనలకు సంబంధించిన అనేకానేక వాస్తవాల్ని చిత్రించారు. అయితే వాటిలోని మంచీచెడుల నిర్ధారణను పాఠకులకు విడిచిపుచ్చడం రచయిత ప్రతిభకు తార్కాణం.

కథ చెప్పే రచయిత తీర్పరి కానక్కర్లేదు. జీవిత వాస్తవాల్ని దర్శింపజేయడానికి రచయిత పరిమితం కావాలి. ఆయా సంఘటనల పర్యవసానాలని పాఠకుల యోచనకు విడిచిపెట్టడం కథాశిల్పంలో ఒక భాగం. దీనిని చిదంబరం గారు గుర్తించారు. కనుకనే కథల ముగింపులో ఎలాంటి వ్యాఖ్యానాలు చేయలేదు. కథను యధాతథంగా చెప్పడానికే పరిమితమయ్యారు. తమ అనుభవ పరిధిలో చూసిన జీవితాన్ని, అనేకరకాల మానవ సమూహాల ప్రవర్తనను ఆకళింపు చేసుకుని రచయిత ఈ కథలు రాశారని బోధపడుతుంది.

ఇందులోని పధ్నాలుగు కథలు, మూడు నాటికలు చదివితే మానవ సంబంధాల్లోని వైచిత్రి తెలుస్తుంది. మనుషుల మధ్యన వున్న వైరుధ్యాలు అర్థమవుతాయి. అలాగే మానవ సంబంధాల్లో ఏవిధమైన విలువలు రాజ్యం చేస్తున్నాయో, మనం ఏవిధమైన విలువల్ని అలవరుచుకోవాలో రచయిత చెప్పకనే చెప్పారు.

దాదాపు అయిదు దశాబ్దాల కిందటనే రచనలు చేయాలన్న తపన చిదంబరం గారిలో పాదుకుంది. దానిని ఇప్పటిదాకా కాపాడుకుంటూ రావడమే ఒక గొప్ప సృజన. చాలామంది బతుకు ఒరవడిలో కొట్టుకుపోతూ తమలోపలి కళాత్మక శక్తుల్ని కోల్పోతారు. కానీ వాటిని పదిలంగా కాపాడుకోవడం మామూలు విషయం కాదు. సృజనాత్మక రంగంలో ఉండడమంటే తమని తాము కాపాడుకోవడం. తమ లోపలి మనిషితనాన్ని మిగుల్చుకోవడం. కనుకనే చిదంబరంగారు సమాజంలో జరిగే సంఘటనల పట్ల స్పందిస్తున్నారు. కవిత్వం సృజిస్తున్నారు. వ్యాసాలు రాస్తున్నారు. వ్యాఖ్యానాలు చేస్తున్నారు. పుస్తకాలు చదువుతున్నారు. వాటి మంచి చెడ్డల్ని విశ్లేషిస్తున్నారు. ఒకనాడు రాసిన కథల్ని, నాటికల్ని పాఠకుల ముందుకు పుస్తకరూపంలో తీసుకొస్తున్నారు. సృజనాత్మక అధ్యయనం, సుదీర్ఘ జీవితానుభవం కలిగిన చిదంబరం గారి నుంచి ఇంకా విస్తృతమైన రచనలు రావాలన్నది ఆశ, ఆకాంక్ష.

**– గుడిపాటి**

# కథాక్రమం

1. ఉషస్సు ........................................ 9
2. మూసిన కిటికీ ........................................ 16
3. అభావం అంచుమీద ........................................ 36
4. బ్రతుకు తిరగని మలుపు ........................................ 43
5. ఒక హృదయం రెండు కథలు ........................................ 51
6. తన దాకా వస్తే గానీ... ........................................ .82
7. కళ్లు ........................................ 86
8. నీటిమీది నిమ్నోన్నతాలు ........................................ 90
9. పాప ........................................ 97
10. తీరిన సమస్య ........................................ 104
11. మనిషీ – మాను ........................................ 111
12. ఎదురు తిరిగిన విధి ........................................ 117
13. అపశృతి ........................................ 121
14. స్వర్ణ శృంఖలలు ........................................ 124

# నాటికలు

1. వాన వెలిసింది ........................................ 135
2. చేదు నిజం ........................................ 140
3. అద్దె గదీ – అగచాట్లు ........................................ 148

# ఉషస్సు

చెరువుగట్టు మీంచి రాజాలు నడిచివెళ్తుంటే, అప్పుడప్పుడు చెరువులోనికి జారుతూ 'బుడుంగ్'మని శబ్దంచేసే చిన్న చిన్న గులకరాళ్ళు తప్ప, అంతా నిశ్శబ్దం. పశ్చిమాన అప్పుడే ఎరుపురంగు ఆలుముకుంది. చెరువులోని చేపలు వెండి శలాకల్లా, ఎగిరిపడు తున్నాయి. పసివాడు కూడా ఆ ప్రకృతి శోభను చూసి ఆనందించే దృశ్యం. కాని రాజాలు ఇవన్నీ పట్టించుకునే స్థితిలో లేడు. మనస్సు అన్యాక్రాంతమయింది. తేనె పెరలాగా మనసునిండా దట్టంగా ఆలోచనలు పులుముకున్నాయి. ఎదురుగా తోటి పాలేరు కనిపించినా– కళ్ళు పనిచేయడంలేదు. అతను చుట్టకు నిప్పడిగినా వినిపించుకునే స్థితిలో లేడు.

"రాజాలూ! కాస్త నిప్పియ్యాయ్!"

ఎటో చూస్తూ నోటిలోంచి చుట్టతీసి అందించాడు. రాజాలు.

"అంత మగతగా ఉన్నావేం రాజాలూ?" అన్నాడు తోటి పాలేరు చుట్ట అంటించు కుంటూ.

"ఏం లేదు. మనసెటో పోతూవున్నదంతే... వాన వచ్చేట్టున్నదే" అన్నాడు రాజాలు మాట తప్పించాలని.

"ఔను రాజాలూ, నోట్లో దుమ్ము కొట్టేట్లుంది.... మంచెకాడికా బయల్దేరావు?"

"ఔను"

ఇద్దరూ విడిపోయారు.

"మంచెకాడికేలే... ఆ రామిగాడి మంచెకాడికే. రామన్న పేరు తలవగానే, రాజాలు కండలుబిగాయి. కళ్ళల్లో జీర స్పష్టంగా కనిపించింది.

"దొంగ వెధవ! నా పండంటి కాపురంలో చిచ్చు రగిల్చాడు. ఎంత మదం... కళ్ళు నెత్తి కెక్కాయి కాబోలు. నేనంటే వాడికెంత అలుసు... కాకుంటే నా పెళ్ళాన్ని...'

అప్రయత్నంగా వో చెయ్యి మీసంమీదకు, మరో చెయ్యి బొడ్లో దాచుకున్న కసాయి కత్తిమీదకు పోయింది. 'కండకావరం వెధవ. ఇవ్వాళ్లే అంతు చూస్తాను. తెల్లారేసరికి వాడి మాంసం నక్కలు పీక్కు తినకపోతే నా పేరు రాజాలే కాదు."

'చిటపట'మని చినుకులు మొదలెట్టాయి. ఎంత నడిచినా ఆంజనేయుడి తోకలా పెరుగుతూనే ఉంది చెరువుకట్ట.

చిన్న తూము దాటాడు.

చెరువులో చినుకులు పడినపుడెల్లా నాగుబాము పడగలెత్తినట్లు నీళ్ళు లేచి మళ్ళీ అణుగుతున్నాయి.

"అరే. వాన జోరయ్యేట్లే వుందే. త్వరగా నడవాలి. వాణ్ణి సఫా చేసేవరకూ ఎక్కడా ఆగకూడదు" అనుకుంటూ త్వరగా నడుస్తున్నాడు రాజాలు.

వాన ఎక్కువయింది. ఎదురుగాలి, రాళ్ళలాంటి చినుకులు, గాలికి కొట్టుకొని వచ్చే ఆకూ, అలమూ, ముఖానికి 'ఫెడీ'మని కొడుతూ ఉక్కిరి బిక్కిరి చేస్తున్నాయి. ఒక్క అడుగు కూడా ముందుకు వేయనివ్వటం లేదు.

కట్ట దిగేశాడు

కాని ఏం కనిపించటం లేదు. పూర్తిగా చీకటి అలుముకుంది. మేఘాలు దట్టంగా క్రమ్ముకున్నాయి. మెరుపులు మెరుస్తున్నాయి. ఉరుములు ఉరుముతున్నాయి.

హఠాత్తుగా వో పెద్ద మెరుపు మెరసి మాయమయింది. ఎదురుగా కనబడింది దొరగారి పాడు పాడిన బంగ్లా.

"అందులో తలదాచుకుని, తగ్గాక పంతంమాట చూడొచ్చు" అనుకున్నాడు.

అతన్నంతగా భయపెట్టినవి ఉరుములు. అష్టదిగ్గజాల చెవులు సైతం దిమ్మరలెక్కేట్లు వురుముతున్నాయి. బ్రహ్మాండం బ్రద్దలయినట్లు, జగత్ర్పళయం సంభవించబోయేట్లు, మేఘాల వురుముతున్నాయి.

దట్టంగా పెరిగిన జిల్లేడు మొక్కలను, బూ తులసి మొక్కలను, వొత్తిగిల్లుకుంటూ లోనికి వెళ్ళాడు.

అది వసారా...

క్షణకాలం ఆకసం వేపుచూసి పరిసరాలు చూసుకున్నాడు. చుట్టూ భయంకొలిపే చీకటి. దానికితగినట్టు కాళ్ళక్రిందేవో పిచ్చిమొక్కల కదిలిక, చుట్టూ జిల్లేడు మొక్కలు. అప్పుడప్పుడు మెరుస్తుంటే కనపడుతున్న మొండిగోడలు. అర్థంకాని భాషలాగా ఏవేవో దృశ్యాల్లాగా, గోడలనిండా ఏర్పడిన మట్టి నీటిధారల తాలూకు చారికలు. పైగా... అన్నింటి కంటే భయం గొలిపే వురుములు, మెరుపులు.

భగవంతుడు తన బిడ్డల మీద కోపంగా వురిమి చూస్తున్నాడేమో... తల దులుపు

కుంటూ అడ్డపంచె కొసల్ని పిండుకుంటూ నిలుచున్నాడు ఎంతో భయం వేసింది రాజాలుకు.

కాని లచ్చిమి మాటలు వినిపించాయి.

"మామా! నేనెంగిలి కూడును, కుక్కముట్టిన కుండను. గడీకి పోయినపుడు, పాలేరు రాముడు..." రెండు చేతులతో నెత్తి బాదుకుంది. రాజాలు అనంతసాగరంలా పొంగిపోయాడు. పళ్ళు పటపటలాడించే సరికి, పళ్ళ మధ్య బీడి, నామరూపాలు లేకుండా అయిపోయింది. కాని ఆలోచించాడు.

'వాడింత పొగరుబోతుగిత్తలా తిరుగుతున్నాడంటే కారణం పటేలు. ఆయన అండలో వాణ్ణెదిర్చి వూళ్ళో ఉన్న వాడెవ్వడూలేడు. సమయం చూసి ఎదురుదెబ్బతీయాలి' అనుకున్నాడు.

కాని ఎంత ఆపుకున్నా ఆవేశం ఆగటంలేదు. సరాసరి కసాయి కత్తి తీసుకొని బయటపడపోయాడు. కాని లచ్చిమి వారించింది.

"వాడికున్నబలం తెలుసుగద! మామా నిన్ను జూసే నేనింక బతికున్నది". మాట పెగల్లేదు. వెక్కివెక్కి వచ్చే దుఃఖాన్ని ఆపుకుంటూ నోట్లో చెంగు కుక్కుకుంది. కాని ఆగకుండా బయల్దేరాడు రాజాలు.

మధ్యలో వాన.

దైవేచ్ఛ ఎలావుందో ఎవరికి తెలుస్తుంది?

"వాన వెలిసేట్టులేదే... రామిగాడు...హుఁ... కసిదీరా ముక్కలుగా నరికెయ్యాలి. నా పెళ్ళాన్ని...' ఆవేశంతో ఊగిపోయాడు.

"నువ్వు మాత్రం తక్కువా రాజాలు?" యెవరో చీకటినుండి శక్తినంతా కూడ గట్టుకుని పలికినట్లనిపించింది.

మొహంమీద కొరడా దెబ్బ కొట్టినట్లయింది రాజాలుకు. చీకట్లో కనిపించిందెవరిదో ముఖం...బాగా పోల్చుకున్నాడు. అది రత్తిది... వణికిపోయి కూలబడబోతూ ప్రక్కనున్న జిల్లేడుకొమ్మ నాసరాపట్టుకున్నాడు.

"నువ్వు... నువ్వు..." నోరు పెగలటంలేదు. కళ్ళు మూసుకున్నాడు: అది రత్తే... అ ముఖం రత్తిదే" అని గొణుక్కున్నాడు.

పదేళ్లక్రితం, తన జీవితాన్ని ఓ బావికి అర్పించిన రత్తి గుర్తుకు వచ్చింది.

'రత్తి చనిపోయిందిక్కడే కదూ? తను రత్తి ప్రాణం తీసిందీ యింటి బావిలోనే కదూ...' అంత వరకూ మూసి ఉంచిన కళ్ళను తెరిచాడు.

ఎదురుగా కన్పించింది రత్తిశవం. వళ్ళంతా గీసుకుపోయింది. చీర, రవిక పీలికలై శరీరాన్ని కప్పలేకపోతున్నాయి.

"కొంపదీసి దయ్యంకాలేదు గదా?"

"ఆహ్హా..ఆహ్హో..ఆహ్హా.." ఎవరో అరిచినట్లయింది. గావుకేక పెట్టి బల్లిలా గోడను కరుచుకున్నాడు. ఒక మంటిబెడ్డ బలంగా నెత్తిమీద కూలింది.

ఎదురుగా తనిపించిందో ముఖం.....ముఖం తప్ప శరీరం అంతా మసకలో లీనమయి ఉన్నట్లనుపించింది.

"ముఖంమీద ఆ నవ్వేంటీ?.... పిశాచంనవ్వు... అబ్బ నరాలు తోడేస్తుందే...." చావుకేక పెట్టి భయంతో ప్రక్కగదిలోకి పోయాడు. రెండుచేతులతో ముఖాన్ని కప్పుకున్నాడు.

"నేను రాజాలూ... గుర్తుపట్టలా? రత్తిని... రామిగాడి పెళ్ళాన్ని" ముందుకు వంగి, రాజాలమీది కొరిగింది ఆ ఆకారం.

ప్రాణాలు పోయాయి రాజాలుకు. బయట పెద్దగా వాన. కళ్ళుతెరచి చూసుకున్నాడు. ఏమీ లేదు. 'అంతా భ్రమే' అనుకున్నాడు.

కాని అది నిజమే.....

పదేళ్ళక్రితం తాను జగపతి దొర వద్ద ఇదే బంగ్లాలో పనిచేస్తున్నప్పటి సంఘటనలు మనసులో మెదిలాయి.

ఇప్పుడు తనకేం నెత్తురు చావకున్నా, అప్పుడు తాను ఇరవయ్యేళ్ళనాడు. ఉడుకు నెత్తురు ఉరకలు పెడుతున్న షోకేలా మనిషి.

జగపతి దొర తననెంతో ప్రేమగా చూసేవాడు. ఆయన భార్య రామలక్ష్మమ్మ అన్నపూర్ణతల్లే... ఏ రాత్రి అయినా విసుగుకోకుండా అన్నంపెట్టేది. తను వారింట్లో పాలేరు. కాని జగపతి దొర తర్వాత తనే ఆ ఇంట్లో రెండో దొర.

ఓనాడు క్రొత్తగా పనిలోకి వచ్చిన రత్తి కనిపించింది. మిసిమి యౌవ్వనంలో పదహారేళ్ల పాలుగారే వయస్సు. అన్నింటికి మించి ఆ అవయవాల పొందిక, నడక, తనకు మత్తెక్కించాయి.

రత్తి తన ముందుండి వెళ్ళుతుంటే వళ్ళంతా వేడెక్కేది. తన కౌగిట్లో ఉన్నట్లే పరవశమయ్యేవాడు. కాని తన నిజస్థితి తెలియగానే గుటకలు మ్రింగి ఊరుకునేవాడు.

కామోన్మాదం కళ్ళను గప్పి, జ్ఞానాన్ని పోగొట్టుందంటారు. అంతేనేమో.

ఏదో సాకుతో, పనిచేస్తున్న రత్తిని పిలిచేవాడు. రత్తి చలాకీ పిల్ల. రామన్నని మనువు చేసుకుని క్రొత్తగా కాపురానికి వచ్చింది. ఇంకా పిల్ల గుణాలు పోలేదు. చలాకీగా మాట్లాడేది. ఎగతాళి చేసేది.

"మా మామ ముందు నువ్వేంసాటి?" అంటూంటే తనకు ఉడుకుమోతుదనం పుట్టుకొచ్చేది.

జగపతి దొరకు ఇద్దరే సంతానం. అబ్బాయి పట్నంలో చదివేవాడు. బిడ్డకు పెళ్ళయి

కాపురానికి పోయింది. వారిద్దరూ, ఏకాకైన తనూ, ఉండేవారా యింటిలో.

తను ప్రొద్దున్నే పొలంనుండి వచ్చి, ఆవులపాలు పిదికి, వేపపుల్ల నోట్లోవేసుకుని, పశువులమేతా అదీ చూసి, చద్దన్నం తిని. ప్రొద్దుపొడిచేలోగా, పశువులతో పొలంవేపు వెళ్ళేవాడు. ప్రొద్దు క్రుంకేవేళకు మళ్లీ వచ్చి పాలుతీసి, తిని, మంచెకావలికి వెళ్లేవాడు.

ప్రొద్దున్నే రత్తి వచ్చి, పాచిపని చేసి ఇల్లువూడ్చి, చల్లచేసి, మెల్లగా మధ్యాహ్నం వేళకు అన్నంపట్టుకుని, రామన్నవద్దకు వెళ్ళేది. మళ్ళీ మూడుఝాముల వేళకు వచ్చి పాత్రలు తోమి వెళ్ళిపోయేది.

రత్తిని తనోకంట కనిపెడుతూనే ఉన్నాడు. కళ్ళతో బాసలు చెప్పాడు. చీదరించు కుంది. సంజ్ఞలు చేశాడు. "ఛీ"అంది. 'కాస్తలో లొంగేఘటం కాద'నుకున్నాడు. సమయం కొరకు కాచుకు కూచున్నాడు.

ఓ రోజు...

అయ్యగారికి అమ్మగారికి దుర్దినం. ఐతేనేం తనకు సుదినం.

అమ్మగారు భోంచేస్తున్నారు. తనూ దొరగారూ పొలం కలుపుకూలీ విషయం మాట్లాడుకుంటున్నారు.

ఇంతలో పోస్టుమాన్ వచ్చాడు టెలిగ్రాంతో.

చదివిన అయ్యవారి ప్రాణం పైన్నే పోయింది. "కూతురికి నొప్పులు... చాలా ప్రమాదంగా ఉంది. త్వరగా రండ"ని వియ్యంకుడు వ్రాసాడు.

పాపం అమ్మగారు అలాగే లేచింది. తన్ను పిలిచి పనులు వప్పజెప్పింది.

క్షణాలమీద బండి కట్టాడు తను.

తనూ వస్తానన్నాడు. కాని అయ్యగారే వద్దన్నారు ఇంటి పని, పాడిపని, పొలంపని చాలా ఉందని తన చేతిలోనుంచి ములుగర్రను తీసుకున్నారు.

బావురుమంది ఇల్లంతా.

కాని తన చెవుల్లో అమ్మగారు చివరన చెప్పిన మాటలే గింగురుమంటున్నాయి. 'మూడుగంటల వేళకు రత్తి వస్తుంది. అంటుగిన్నెలు వేసి, తోమాక ఇంటికి తాళంవేసి పొలానికి పడుకోటానికి పో." తన రొట్టె విరిగి నేతిలో పడిందనుకున్నాడు.

ఇంట్లో తానొక్కడే... సింగారించుకున్నాడు. అబ్బాయిగారి సిల్కు లాల్చీ, అయ్యగారి పంచకట్టుకున్నాడు. పవుడరులు అవీ వేసుకున్నాడు. అద్దంలో తనని చూసుకుని తనే మురిసిపోయాడు.

ఏదో కూనిరాగం తీస్తూ వచ్చింది రత్తి.

"అమ్మగారూ!" అని పిలిచింది...

చప్పున బొట్టుపెట్టి మూసివేశాడు. చప్పుడు విని అమ్మగారు గదిలో వుందేమోనని

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=2141**

* * *